



# పామాయిల్ తోటలను పరిశీలించిన
# నిపుణుల బృందం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఇటీవల హైదరాబాద్ లో పామాయిల్ రైతులు పామాయిల్ తోటల్లో వివిధ రకాల చీడ పీడలు బాగా ఇబ్బంది పడుతున్నాయని వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి కి ఫిర్యాదు చేశారు.. వెంటనే స్పందించిన వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి మరియు ఉద్యాన శాఖ కమీషనర్ నలుగురు అధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందం లో రిటైర్డ్ శాస్త్రవేత్త డాక్టర్ రావు, ఖమ్మం ఉద్యాన అధికారి గుడిమళ్ల సందీప్ కుమార్, కొత్తగూడెం ఉద్యాన అధికారి కె. కిరణ్ కుమార్, రిటైర్డ్ ఆయిల్ ఫెడ్ అధికారి శ్రీ రాజశేఖర్ రెడ్డి ఉన్నారు. వీరు ఉమ్మడి ఖమ్మం



జిల్లాల్లో ఉన్న ముదురు పామాయిల్ తోటలను పరిశీలించి గ్యానోడర్మా తెగులు మరియు సర్పిలాకార తెల్లదోమ ఉధృతి నీ పరిశీలించి వాటి వలన రైతులకు జరుగుతున్న నష్టాన్ని అంచనా వేసి, నివేదిక ఇవ్వనున్నారు. గురువారం ఈ బృందం భద్రాద్రి జిల్లా దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లో అశ్వారావుపేట, అచ్యుతాపురం, మల్కారం గ్రామాలలో ఉన్న పామాయిల్ తోటలను పరిశీలించారు. తర్వాత అశ్వారావుపేట మండలం నారంవారి గూడెం లోని పామాయిల్ నర్సరీని పరిశీలించారు. శుక్రవారం ఖమ్మం జిల్లాలో ఈ బృందం వివిధ తోటలను పరిశీలించనుంది. వీరి వెంట దమ్మపేట ఉద్యాన అధికారి కె.సందీప్, రైతులు పూర్ణ చంద్రారెడ్డి, కాసాని చంద్రమోహన్, గుత్తా వాసుదేవరావు, గుత్తా నరేందర్, ఆయిల్ ఫెడ్ అధికారులు బాలకృష్ణ, సతీష్, అశోక్ పాల్గొన్నారు.